RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG

మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 సోమవారం 11 నవంబర్ 2024

Digital Edition

# కురుమూర్తి స్వామి దయతోనే సీఎం పదవి



మన సాక్షి గొంతుక డెస్క్ పాలమూరు బిడ్డకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందంటే కురుమూర్తి స్వామి దయేనని సీఎం రేవంత్రెడ్డి చెప్పారు. మహబూబ్నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్లో కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల తిరుపతిగా కురుమూర్తిస్వామిని కొలుస్తారని చెప్పారు. ఇక్కడ దర్శించుకుంటే తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లేనన్నారు. "ఇప్పటికీ కురుమూర్తి స్వామి ఆలయంలో మౌలిక సదుపాయాలు లేవు. అందుకే రూ.110 కోట్లతో ఘాట్రోడ్డు కారిడార్ నిర్మిస్తున్నాం. ఆలయానికి ఏం కావాలో కలెక్టర్ నివేదిక ఇస్తే నిధులు విడుదల చేస్తాం. దేశంలో ఏ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలోనైనా పాలమూరు ప్రజల కృషి ఉంది. మన రాష్ట్రంలో మాత్రం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కేసీఆర్ హయాంలో ఇక్కడికి పరిశ్రమలు, ప్రాజెక్టులు రాలేదు. ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లాలో పచ్చని పంటలు పండాలి. మక్తల్, నారాయణపేట్, కొడంగల్ ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. పాలమూరు అభివృద్ధిని కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారు. ఇక్కడి బిడ్డనై ఉండి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు సార్లు సీఎం అయ్యారు. 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక సీఎంను ఈ ప్రాంతం ఇచ్చింది. పాలమూరు రుణం తీర్చుకుంటాం. యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా చూస్తాం. గ్రామగ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత నాది. విద్య, వైద్యం, ఉపాధి కోసం నిరంతర కృషి చేస్తాం" అని రేవంత్రెడ్డి తెలిపారు. అంతకు ముందు కురుమూర్తిఆలయ సమీపంలోని ఘాట్ రోడ్డు కారిడార్ నిర్మాణానికి సీఎం రేవంత్రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రేవంత్రెడ్డికి అర్చకులు వేదాశీర్వచనాలిచ్చారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు పాల్గొన్నారు.

# ఎంవీఏ ఎన్నికల మేనిఫెస్టో వరలజల్లు




మన సాక్షి గొంతుక డెస్క్ మహారాష్ట్రలోని ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) తమ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించింది. ప్రధానంగా 5 హామీలను ప్రకటించింది. మహాలక్ష్మి యోజన కింద మహిళలకు ప్రతి నెలా రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చింది. ఒక్కో పేద కుటుంబానికి ఏడాదికి రూ. 3 లక్షల ఆర్థిక ప్యాకేజీ, మహిళా సాధికారత, మహిళలకు ఫ్రీ బస్సు, రూ.500 ధరకు ఆరు గ్యాస్ సిలిండర్లు, మహిళల భద్రతకు పటిష్టమైన చట్టాలు, 9-16 ఏళ్లలోపు బాలికలకు ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్, మహిళలకు ప్రతి నెలా రెండు రోజుల పీరియడ్ లీవ్ వంటి హామీలు ఇచ్చారుకాగా, మహారాష్ట్రలో రైతు ఆత్మహత్యలను నివారించేందుకు, ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు మెరుగైన పథకం కోసం ఒక ఉన్నత స్థాయి కమిటీ, సకాలంలో రుణాలు చెల్లించే రైతులకు రూ. 50,000 ఆర్థిక ప్రోత్సాహకం, రైతులు పండించిన పంటలకు సరైన ధర, కేవలం ఫసల్ బీమా పథకం అమలు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 పెన్షన్, విద్యార్థులకు స్కాలర్షిప్ పథకాలు, రాష్ట్ర ఆరోగ్య బీమా పాలసీ విస్తరన, సామాజిక న్యాయం కింద కుల గణన, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలగింపు వంటి హామీలను ఈ మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. లడ్కీ బెహన యోజన కింద ప్రస్తుత ప్రభుత్వం రూ.1,500 ఇస్తుండగా దానిని రెట్టింపు చేస్తామని ప్రకటించింది. డిగ్రీ లేదా డిప్లొమా చదివిన నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి అందిస్తామని పేర్కొంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్, ఎన్సీపీ (ఎస్పీ) నాయకురాలు సుప్రియా సూలే ఇతర కూటమి నేతలు ఆదివారం ముంబైలో ఈ మ్యానిఫెస్టో విడుదల చేశారు.

# బీసీల ఓట్ల కోసమే కాంగ్రెస్ కులగణన జపం



మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఏడాది అయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు? హనుమకొండలో నిర్వహించిన భారాస నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. చేతి గుర్తుకు ఓటేసిన పాపానికి చేతివృత్తిదారుల గొంతు కోశారని విమర్శించారు. "కొత్త పథకాల మాట దేవుడెరుగు.. ఉన్న పథకాలకే పాతరేశారు. రేవంత్ ప్రభుత్వం రాగానే.. బీసీ బంధు, రైతు బంధును బంద్ చేశారు. బీసీల ఓట్ల కోసమే కాంగ్రెస్ కులగణన జపం ఎత్తుకుంది. కులగణనలో 175 ప్రశ్నలు అడుగుతున్నారు. బ్యాంకుల్లో డబ్బెంత ఉంది? ఏసీ ఉందా? ఫ్రిజ్ ఉందా? అని అడుగుతున్నారు. కులగణన కోసం వెళ్లిన అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బీసీల ఓట్ల కోసం అధికారులను బలిపశువులను చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అవి ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలి. కేంద్రంలో దశాబ్దాలుగా అధికారంలో ఉన్నా.. కాంగ్రెస్ ఓబీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయలేదు. కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వశాఖ ఉండాలని గతంలో కేసీఆర్ కోరారు. కాంగ్రెస్ నేతల చిత్తశుద్ధిని ప్రజలు అనుమానిస్తున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి కోసమే కులగణన ప్రస్తావన తీసుకొచ్చారు" అని కేటీఆర్ విమర్శించారు.

# మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదు



మన సాక్షి గొంతుక డెస్క్ తమది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గుంటూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐఏఎస్‌లకు వార్నింగ్ ఇస్తే సుమోటోగా కేసులు పెడతాం. షర్మిల అడిగితే భద్రత కల్పిస్తామన్నారు. మహిళా భద్రత విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. అధికారుల మీద చిన్న గాటు పడినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. వైసీపీ హయాంలో ఇరవై ఏళ్లు అధికారంలో ఉంటామంటూ అధికారులను ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకున్నారని పవన్ తెలిపారు. మహిళల భద్రత విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గంజాయిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. అటవీ శాఖకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని పవన్ తెలిపారు. అడవుల రక్షణకు అటవీ అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని చెప్పారు. అటవీశాఖ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరిచిపోకూడదన్నారు. వివిధ వర్గాల నుంచి అటవీశాఖకు రూ. 5 కోట్ల విరాళం సేకరించి ఇస్తానన్నారు. భవిషత్తులో అటవీ అమరులకు స్తూపాలు నిర్మించి నివాళులర్పిద్దాం. స్మగ్లర్ల నుంచి అడవుల రక్షణకు ఎలాంటి సహాయమైనా అందిస్తామన్నారు. అటవీశాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నది. విధులు నిర్వహిస్తూ 23 మంది ప్రాణాలు కోల్పోయారు. అమరుల స్మరణకు ఫారెస్ట్ ఆఫీస్ బ్లాక్‌లకు వారి పేర్లు పెట్టాలని పవన్ కల్యాణ్ అన్నారు.కేసులు పెడతాం. అధికారులపై చిన్న గాటు పడినా చూస్తూ ఊరుకోబోము' అని హెచ్చరించారు. 20 ఏళ్లు అధికారంలో ఉంటామంటూ అధికారులను ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకున్నారని పరోక్షంగా వైసీపీ నేతలను ఉద్దేశించి పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అడిగితే భద్రత కల్పిస్తాం. ఎందుకంటే.. మహిళల సంరక్షణ మా మొదటి ప్రాధాన్యత. మహిళల సంరక్షణ కోసం ఏం చేయాలో ప్రభుత్వంలో చర్చలు జరుగుతున్నాయి. మహిళలపై దాడులు అరికట్టడానికి సెల్ఫ్ ప్రొటెక్షన్ అవసరం. స్కూల్ ఏజ్ నుండి ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు మార్షల్ ఆర్ట్స్ నేర్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. అడవుల్లో మృగాలను వేటాడే వారిపై, గంధపు చెక్కలు స్మగ్లింగ్ చేసే వారిపై చర్యలు ఉంటాయి. రాబోయే నెలల్లో వెయ్యి మెట్రిక్ టన్నుల గంధపు చెట్లను వేలం వేయబోతున్నాం. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఏ సంస్థ అయినా ఈ వేలంలో పాల్గొనవచ్చు' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలి.

## బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మాహత్మ చారి









మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలంరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహత్మ చారి అన్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహత్మ చారి ఇంటి వద్ద సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా అధికారులకు సహకరించి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు అందించి, వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అంతే విధంగా కృషి చేసిందన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలో భాగంగా సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల గణనతో ప్రభుత్వానికి పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు తద్వారా పథకాలు కార్యక్రమాల అమలుకు ప్రభుత్వానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు ఇంటికి వచ్చే సర్వే బృందాలకు సమగ్ర వివరాలను అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్ శ్రీదేవి, మహంకాళి యాదగిరి, గుంటిపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకిషన్ గౌడ్, చంద్రమౌళి, కంఠం అంజమ్మనారాయణ, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు



# నూతన వధూవరులను

## ఆశీర్వదించిన కొమ్మూరి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రంలో గల మూడు ఫంక్షన్ హాల్ లలో జరిగిన నూతన వధూవరుల వివాహ, రిసెప్షన్ వేడుకలలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులకు అక్షింతలేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, నిడిగొండ శ్రీనివాస్, జిల్లెల సిద్ధారెడ్డి, బాలకిషన్ గౌడ్,ఆముదల మల్ల రెడ్డి, ఎండి మసూద్, జ్యోతి భాస్కర్, అల్వాల ఎల్లయ్య, జంగిటి నరేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, వెంకట్ గౌడ్,ఎద్దు హరీష్ , రాజేష్, దిడిగ రమేష్, గుర్రపు బాలరాజు, వేముల బాలరాజు,నీల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేయాలి

## ట్రెజరీ ద్వారా వేతనాలు అమలు చేయాలని %-% వనంపల్లి జైపాల్ రెడ్డి




మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో రాజేంద్రనగర్ సర్కిల్, అత్తాపూర్ డివిజన్ పరిధిలో మున్సిపల్ కార్మికుల సమావేశం ఆదివారం ఉదయం,రాంబాబు గ్రౌండ్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %ఒ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా, జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలోని అన్ని మున్సిపలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ పర్మినెంట్ స్థాయిలో ఉద్యోగాలు ఇచ్చి, ట్రెజరీ ద్వారా వేతనాలు అమలు చేయాలని అన్నారు. ఆయన మరింత చెప్పారు, “కార్మికులు న్యాయం కోసం ఆశిస్తూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ సమస్య పరిష్కారమవుతుందని వారికి నమ్మకం ఉంది.”పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వేవరకూ, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలుగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందించాలని, పండుగ మరియు జాతీయ సెలవులను అందించాలన్నారు.జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, “మున్సిపల్ కార్మికులు చేసే పనులను పెద్దగా పట్టించుకోకుండా వారికి కనీస వేతనాలు ఇవ్వకపోవడం చాలా దారుణం,” అన్నారు. కార్మికులు మరణిస్తే వారి ధాన సంస్కారాల కోసం 30 వేల రూపాయల చెక్కను ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.అంతే కాకుండా, ఆయన హెచ్చరించారు, “మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే, డిసెంబర్ నెలలో ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.”ఈ సమావేశంలో 27 మందితో కౌన్సిల్ సభ్యులు ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గం అధ్యక్షుడిగా శ్రీను, కార్యనిర్వాక అధ్యక్షుడిగా శ్రావణ్, ఉపాధ్యక్షులుగా ఎస్ భారతమ్మ, వెంకటేష్, అనిల్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్ కుమార్, సహాయ కార్యదర్శిలుగా అనిత, ఊర్మిళ, దుర్గాబాయి, కోశాధికారి అబ్రహం, కౌన్సిల్ సభ్యులుగా డి. వెంకటమ్మ, యాదయ్య, నర్సమ్మ, జయంతు, రమల, సుజాత, పద్మ, కె. లక్ష్మి, దుర్గాబాయి, డొక్కలమ్మ, లక్ష్మి, శోభ మరియు మరో 5 మందిని కోఆప్షన్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు



మృతునికుటుంబానికి25,000రూసహాయంచేసిననల్గొండపార్లమెంట్ సభ్యులు

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నాగార్జున సాగర్ నియోజకవర్గంనాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీకి చెందిన గుర్కా బహదూర్ ముకుందాపురం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కి వెళ్లి పోస్ట్ మార్టమ్ అనంతరం అంబులెన్సు మాట్లాడి హాలియా మున్సిపాలిటీలోని వారి నివాసానికి పార్థివ దేహాన్ని చేరవేర్చి వారి ఆర్థిక పరిస్థితి గురించి నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి కి చెప్పడంతో తక్షణమే 25,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి, అదేవిధంగా వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్ వీరి వెంట నాయకులు, పట్టణ యువకులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

# రక్తదానం చేసిన మన నేస్తం

## హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సభ్యులు

## అభినందించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు కీసర గణేష్ (ఆర్మీ )

కరీంనగర్ లోని వన్ ప్రైవేట్ హస్పిటల్ లో మల్యాల మండలం సర్వపూర్ గ్రామానికి చెందిన దాసరి లక్మి అనే మహిళకు గుండెకు సంబంధించి వ్యాదితో బాధ పడుతూ హాస్పిటల్ లో చేరారు. కాగా ఆదివారం ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం లక్ష్మికి బి,పాజిటివ్ రక్తం అత్య అవసరం ఉండగా సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకున్న మన నేస్తం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ తెలంగాణ సభ్యులు మ్యదారి లవన్ కుమార్, కొక్కుల వేణు వెంటనే కరీంనగర్ హాస్పిటల్ కి వెళ్ళి రక్తం అందించారు.వారిని ఫౌండేషన్ వ్యవస్థాపకులు కీసర గణేష్ (ఆర్మీ )మరియు సభ్యులు అభినందించారు.







# నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ ను కలిసి సన్మానించిన బీసీ ఉద్యోగుల సంఘం

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నాగార్జున సాగర్ నియోజకవర్గంనాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం మా స్వంత గ్రామం నీడమనూరు లో ఇటీవల (ఎ యమ్ సి) మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన అంకతి సత్యం ని బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లోమాజీ ఎంపీటీసీవిశ్వనాధుల రాణి రమేష్ చారి,బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోమటి వెంకన్న ,గాయక వాడ లక్ష్మీనారాయణ, పగిళ్ల శివ తుడుమిళ్ళ వెంకటాచారి ,ముక్కు రోజు జ్ఞానేశ్వర చారి ,కొమ్మ గోని శ్రీనివాసు, శంకర్ తదితరులు



# అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం

## తెలంగాణ రాష్ట్రం జనరల్ సెక్రెటరీగా ఎరుకలి బాలకృష్ణ ఎన్నిక



మన సాక్షి గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 10 అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్రం జనరల్ సెక్రెటరీగా మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎరుకలు బాలకృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్స్ దేవరకొండ వెంకటేశ్వర్లు,గుబ్బల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు.ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన ఎరుకలి బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల ఎస్సీ, ఎస్టీ,ఆదివాసి ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ వారి సమస్యల పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు.బహుజన భావజాలంతో స్థాపించబడిన మొట్టమొదటి ఆదివాసి ఉద్యోగుల సంఘం ఇదేనని,బహుజన నినాదంతో ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి అఖిలభారత ఆదివాసి ఉద్యోగుల సంఘం ఎప్పటికీ పనిచేస్తుంది అని అన్నారు. నాపై నమ్మకంతో అఖిలభారత ఆదివాసి ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నియమించిన దేవరకొండ వెంకటేశ్వర్లు, గుబ్బల నాగేశ్వరరావు రావు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.వారి సూచనలతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి బహుజనుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని అన్నారు.

# నల్గొండ జిల్లా మాజీ జడ్పీ వైయస్ చైర్మన్ కె యల్ ఆర్ కీ జన్మదిన శుభాకాంక్షలు



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నాగార్జున సాగర్ నియోజకవర్గంనల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం, ఓటమేరగని అర్జునుడు మన కర్నాటి లింగారెడ్డితండ్రి నారాయణ రెడ్డి రాజకీయ వారసుడిగాగురువు జానారెడ్డి శిష్యరికంలో ఈ పెద్దవూర మండలాన్ని ఏకతాటిగా ఏలిన రాజకీయ చాణిక్యుడు మన పెద్దవూర మండలాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపిన అపర మేధావి రాజకీయాలకు అతీతంగా అందరితో కలిసిపోగల నేత..అంతటి మహా నాయకుడు కర్నాటి లింగారెడ్డి కీ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు రామావత్ పాండు

## హాలియాలో కుటుంబ సర్వే పర్యవేక్షించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి నాగార్జున సాగర్ నియోజకవర్గం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే పురపాలక సంఘం హాలియా. దీనిలో భాగంగా ఇట్టి సర్వే పర్యవేక్షణ నిమిత్తమై జిల్లా అడిషనల్ కలెక్టర్ జె . శ్రీనివాస్ .ఆయన వెంట మున్సిపల్ కమిషనర్, ఎమ్. రామదుర్గా రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్ గారు మరియు అనుముల మండల ఆర్.ఐ తో పాల్గొని సర్వేను పర్యవేక్షించడం జరిగింది.



## మాజీ నల్గొండ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కి జన్మదిన శుభాకాంక్షలు

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిది నాగార్జున సాగర్ నియోజకవర్గం



నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ నల్లగొండ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి కి హృదపూర్వక జన్మ దిన శు భాకాంక్షలు కాంగ్రెస్ పార్టీయువ నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి

## కుటుంబ సర్వేలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

మన సాక్షి గొంతుక ప్రతి నిది నాగార్జున సాగర్ నియోజకవర్గం

నాగార్జున సాగర్ నియోజకవర్గం, నిడమానూరు మండలం, కేంద్రంలో సమగ్ర కుటుంబ (సోసియో ఎకనామికల్) సర్వే అధికారుల తో కలిసి నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలికేట్ సభ్యులు ముంగి శివ మారయ్య, ఉన్నాం చిన్న వీరయ్య, మేరెడ్డి వెంకటరమణ, ఏవో మునికృష్ణ,తదితరులు పాల్గొన్నారు



## రుసుంపల్లి గ్రామంలో రెండవ రోజు సర్వే ప్రారంభం

### మన సాక్షి గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 10

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని రుసుంపల్లి గ్రామంలో రెండవ రోజు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ప్రారంభం చేయడం జరిగింది. గ్రామంలోని ప్రజల ఇండ్ల దగ్గరకు ఎన్యుమరేటర్లు గ్రామ సాయకులను తీసుకొని పోయి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అన్ని రకాల సమాచారం రాసుకుంటున్నారు.

సర్వేలో ఎన్యుమరేటర్ పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మరియు సహాయకులు జోగు వెంకటేష్ ప్రజలు సమాచారం ఇయ్యడంలో పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారు.



# దైవ కృప అనాధ ఆశ్రమంలో ఘనంగా

## పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న ధర్మేశ్వరరావు

## ముఖ్య అతిథిగా హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్





మన సాక్షి గొంతుక / తెలంగాణ బ్యూరోమహబూబాబాద్ జిల్లాలో నవంబర్ 10న, నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పి. ధర్మేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా దైవ కృప అనాధ ఆశ్రమంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అనాధ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, వారికీ అరటి పండ్లు, బిస్కెట్లు, స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ వేడుకలో జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వేడుకలను అనాధ పిల్లల సమక్షంలో జరపడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఆయన అన్నట్లు, పుట్టినరోజు వేడుకల సందర్భంలో అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం, అన్నదానం, విద్యా సహాయం వంటి కార్యక్రమాలను నిర్వహించడం మనందరి బాధ్యత అని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ మురళి, కమిటీ సభ్యులు శ్రీరామ్ ప్రసాద్, బండమీది సంపత్, రాజశేఖర్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్, కేసముద్రం మండల జనరల్ సెక్రటరీ నవీన్, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ సభ్యులు వాణి, స్నేహలత, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా నీలిమ, చంద్ర ప్రకాష్, మనీ ప్రకాష్, శశిధర్, విద్యార్థినులు, మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ జిల్లా జట్టుకు ఎంపికైన పిట్టలగూడెం మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు:గుర్రంపోడు మండలం పిట్టల గూడెం మైనారిటీ బాలుర గురుకుల కళాశాల విద్యార్థి ఫయాజ్ మాలిక్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్ బాల్ జట్టుకు ఎంపికయ్యాడు.శనివారం నల్లగొండ లోని డాన్ బోస్కో కళాశాలలో జరిగిన ఎస్జీఎఫ్ అండర్-19 పోటీల్లో ఫయాజ్ మాలిక్ ప్రతిభ కనబరిచాడు.జిల్లా జట్టుకు ఎంపికైన ఫయాజ్ మాలిక్ ను కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారూక్,డిప్యూటీ వార్డెన్ సయ్యద్ మియా,అధ్యాపకులు గోవర్ధన్, వేణుగోపాల్,వెంకన్న,పిఈటీ శ్రీను,హెల్త్ అసిస్టెంట్ శ్రీనయ్యలు అభినందించారు.



## గుర్రంపోడు నూతన కమిటీ ఎన్నిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు: తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గుర్రంపోడు మండల నూతన కమిటీని శనివారం రోజు నల్గొండలోని యుటిఎఫ్ భవన్లో జరిగిన మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా కోదాటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా భూతం సైదులు, ఉపాధ్యక్షులుగా %నా%.యాదగిరి, మహిళా ఉపాధ్యక్షులుగా పి. విజయనిర్మల, కోశాధికారిగా ఎం సురేష్ ఎన్నికైనారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు గారు, ఎన్నికల అధికారిగా %జీ%. అరుణ, శేఖర్ రెడ్డి, %ూ%. శ్యాం కుమార్, గ్యార నరసింహ సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## మండలంలో సర్వే పరిశీలించిన ఏ.సి.ఎల్.బి గౌతం రెడ్డి



మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి మల్యాల మండలంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును ఏసిఎల్బి గౌతంరెడ్డి ఆదివారం పరిశీలించారు..రాజారాం, ముత్యంపేట గ్రామాలలో ఇంటింటి సర్వేను ప్రత్యేక అధికారులతో కలిసి పరిశీలించారు.మండలంలోని గ్రామాలలో సర్వేను పకడ్బందీ గా నిర్వహించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ స్వాతి,కార్యదర్శి స్వప్న సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక చేయూత

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:



మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన జమ్మి కృష్ణ గారు ఇటీవల మరణించిన విషయం తెలిసిందే.వారి కుటుంబానికి గ్రామానికి చెందిన కురుమ యూత్ ఆధ్వర్యంలో రూ.60,651/- మరియు హామాలి యూనియన్ నాయకులు,ఆలేరు దుకాణం యజమానుల తరపున రూ.1,10,000/- రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం అందించి ఆర్థిక చేయూత నందించారు.అతి త్వరలోనే అట్టి మొత్తం రూపాయలను పిల్లల పేరున ఫిక్స్ డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బాల్దే సిద్దిలింగం, బంద్రు సిద్దులు,బండ రవి,భూపాల్,రాములు,చంద్రమౌళి,బెల్లాపూరి సిద్దులు,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ బి.బాయ్స్ ఆద్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు

### జీవన విధానం తో మధుమేహాన్ని నియంత్రించ వచ్చు డా.శివశంకర్ రావు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (నవంబర్ 10):

మన రోజు వారి జీవన విధానంతో మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని లయన్స్ క్లబ్ జనగామ బి బాయ్స్ అధ్యక్షుడు ఫిజియోథెరపీ వైద్యుడు డా.డి. శివశంకర్ రావు అన్నారు.ఆదివారం ఉదయం లయన్స్ క్లబ్ బి.బాయ్స్ ఆద్వర్యంలో జనగామ దుర్గనగర్ లోని బతుకమ్మకుంట ప్రాంతంలో నిర్వహించిన ఉచిత మధుమేహ (షుగర్) నిర్ధారణ పరీక్ష శిబిరం లో పాల్గొని సేవ లందించారు.ఉదయం వాకర్స్ అధికంగా పాల్గొన్న శిబిరంలో డా.శివశంకర్ మాట్లాడుతు మానసిక ఒత్తిడి,నియమం లేని ఆహారపుటలవాట్లు,మరెన్నో ఇతర కారణాల వల్ల మధుమేహం వ్యాధి వచ్చినా భయపడవలసిన పనిలేదని అన్నారు.అయితే ఆహారం విషయంలో క్రమశిక్షణ, నడక,వ్యాయామం తదితర విషయాలలో క్రమంగా పాటించడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం సులభమేనని అంటూ అందరూ పాటించాలని సూచించారు.ఈ శిబిరంలో 120 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి,సలహాలు ఇచ్చినట్లు క్లబ్ కార్యదర్శి ఎం.బాలకృష్ణ తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కె.అనిల్,రీజియన్ కార్యదర్శి కన్నా శ్రీనివాస్,క్లబ్ సభ్యులు లగ్గిశెట్టి కిషోర్,వై.రాము, నాగరాజు,ఎం.వెంకటేశ్వర్లు,కే.రాజు తదితరులు పాల్గొన్నారు.



# పీ డీ ఎస్ బియ్యం పట్టివేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు:



గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామంలో పోలీస్ వారు ఆకస్మికంగా దాడులు చేయగా 10.5 క్వింటాల పిడిఎస్ బియ్యం దొరికాయి. ఇలా పిడిఎస్ బియ్యం నిల్వ చేసిన వారిపైన కేసు నమోదు చేయడం జరిగింది.తేలుకుంట్ల యాదయ్య ఇంట్లో 5 క్వింటాల బియ్యం మరియు దాచేపల్లి వెంకటయ్య ఇంట్లో ఐదున్నర క్వింటాళ్ల బియ్యం దొరికాయి.

# సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేసుకున్న నల్లగొండ జిల్లా కలెక్టర్,మరియు జిల్లా ఎస్పీ

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిది నల్గొండ జిల్లా



నల్గొండ పట్టణంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా నల్గొండ ఆర్డిఓ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్లు సహకారంతో.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నివాసానికి వెళ్లి వారి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా పూర్తి చేశారు.

# సింగాపురం మరకత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి పదవ వార్డు సింగాపురంలో నూతనంగా నిర్మించిన మరకత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జ్యోతి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు జ్యోతిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆశీస్సులు పట్టణ వార్డు ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సంచార జాతి కులాలంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత చులకన?

సర్వే ఫారంలో కాలం నంబర్ 45లో సంచార జాతి కులమా...? అనే ప్రశ్న ఎందుకు తొలిగించారు?:
తెలంగాణ రాష్ట్ర 13 సంచార జాతుల సంఘం అధ్యక్షులుబైలు కమ్మర మోహన్ చవాన్
మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి:



సంచార జాతి కులాలంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత చులకన అని తెలంగాణ రాష్ట్ర 13 సంచార జాతుల సంఘం అధ్యక్షులు బైలు కమ్మర మోహన్ చవాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. ఈ సర్వేలో మహిళనే గృహ యజమానిగా గౌరవిస్తూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల, రాజకీయాలకు సంబంధించిన వివిధ అంశాల్లో సమాచారాన్ని సేకరించనున్నారు. సంతోషకరమైన విషయం కానీ ఈ సర్వే ద్వారా సంచార జాతి కులాలకు అన్యాయం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ స్థితిగతులపై సమగ్ర సమాచారాన్ని సేకరించి, భవిష్యత్తు సంక్షేమ పథకాల రూపకల్పనలో ఉపయోపడే విధంగా ఉపయోగించుకోనున్నారు.అవసరమైన సమాచారం ఇవ్వాలని సర్వే సమయంలో ఆధార్ కార్డులు, భూమి వివరాలకు ధరణి పాస్ పుస్తకాలు, బ్యాంక్ ఖాతా దగ్గర ఉంచుకోవాలని ఈ సర్వే చాలా కీలకమని, ప్రతి కుటుంబం అందుబాటులో ఉండి సంబంధిత సమాచారాన్ని ఇవ్వాలని సర్వేకు వచ్చే వారికీ సహకరించాలని ప్రభుత్వం ప్రజలను కోరుతుంది. ఈ సర్వే ప్రజల అన్ని ప్రయోజనాలకు ఉపయోగపడుతుందని పాలకులు, అధికారులు అందరు గంటాపదంగా ప్రచారం చేస్తూ ఉపన్యాసాలు ఇస్తున్నారు. కానీ ఈ రాష్ట్రములో ఉన్న సంచార జాతి కులాలు అంటే ఎందుకు ఇంత చులకనభావం చెప్పాలి ఈ ప్రభుత్వం. నిన్నటి వరకు సర్వే పారంలో కాలం నెంబర్ 45 లో సంచార జాతికి చెందిన వారా అని ప్రశ్న ఉంది అది నేడు 10/10/2024 రోజు తొలిగించబడింది ఎందుకు...?సంచార జాతి కులాల గూర్చి ఆ కులాలు వివరాలు ఇవ్వవద్దా..?సామాజిక అంశంలో %ఎ, ర్, ఎ% అని ఉంది, మరియు కులం పేరు ఉంది.అందులో సంచార జాతి కులం ఎవరో ఎలా తెలుస్తుంది.అందుకే కాలం 45 ప్రశ్న ఉండాలి.ఇది జాతీయ స్థాయిలో రేపు కేంద్ర ప్రభుత్వం సంచార కులాల లిస్టు అడిగితె క్లియర్ గా చెప్పడానికి ఈ కాలం నెంబర్ 45 లో నమోదు చేసిన కులాల లిస్టు ఇవ్వవచ్చు.కానీ ఆ కాలం ప్రస్తుతం తిలిగించడం జరిగింది. ఇది ఏ ఉద్దేశంతో చేశారు. ప్రస్తుతం ప్రభుత్వమునకు గాని, ప్రభుత్వ అధికారులుకు గాని ఈ సంచార జాతి కులాల గూర్చి ఇప్పటి వరకు 99% మందికి తెలియదు. అవి ఏ కులాలో ఒక సారి పరిశీలించండి.సామాజికంగా, రాజకీయంగా,విద్యాపరంగా, ఉద్యోగపరంగా ఇంకా అన్ని రంగాల్లో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల (ఎస్సీ, ఎస్టీ) కులాల కంటే ఈ సమాజంలో అతిగా వెనుకబడిన కులాలలో అద్వాన్న స్థితిలో బిసి ఏ గ్రూప్ ఉన్న నిరుపేద సంచార జాతి కులాలు తెలంగాణ రాష్ట్రములో ఉన్న సంచార జాతి కులాలు -52, ఎంబిసి కార్పొరేషన్ లోని కులాలు -35. అవి బాలసంతు, బహురూపి,బుడబుక్కల, దాసరి, దొమ్మర, గంగిరెద్దులవాళ్ళు, జంగంజోగి, మొండివాళ్ళు, మొండిపట్ట, మొండిబండ, వంశరాజ్, పాముల,పార్థి, నక్కల, ప%శీ%బాల, పెద్దమ్మల్లోళ్లు,వీరభద్రయ, గుడాల,కంజెరబట్ట, రెడ్డిక, నేక్కార్, పరికిముగ్గుల, యాట, చోపేమారి,కైకడి, జోషినందివాళ,మందుల, కూనపులి,పత్ర, పాలఏకరి, రాజన్నల, గోత్రాల,బుక్కఅయ్యవారు,కశికాపాడి, సిద్దుల 2020 లో కొత్తగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం %దీజా% లో చేర్చిన సంచార జాతి కులాలు -13. అవి పరంవారు, ఆద్దమువారు,బాగోతుల,బైలు కమ్మర /గిసాడి /గడియ లోహర్, ఏనుటి, గంజికూటివారుగౌడజెట్టి, కాకిపడగల,మాసాయ్యలు, ఓడ్,శ్రీశత్రియరామజోగి,తెరాచీరాల, తోలుబొమ్మలాటవారు.ఫెడరేషన్స్ ఉన్న కులాలు -4 అవి వడ్డెర, పూసల, మేదరి, బోయ,బీసీ-ఈ గ్రూప్ లో ఉన్న పేద ముస్లిం కులాలు అచ్చుకట్లవాండ్లు, సింగలి, సింగంవాళ్లు, అచ్చుపనివాళ్లు అత్తరు సాయిబులు, అత్తరోళ్లు దోభీ ముస్లిం, ముస్లిమ్ రజకులు ఫకీరు, ఫకీరు బుడ్‌బుడ్కి, గంటా ఫకీర్లు, దర్వేష్ ఫకీర్ గారడీ సాయిబులు, పాముల వాళ్లు, కనికట్టు వాళ్లు గోసంగి ముస్లిమ్, పకీరు సాయిబులు ఎలుగుబంటు వాళ్లు, ముసల్మాన్ కీలుగుర్రల వాళ్లుహజమ్, నాయి ముస్లిమ్, నవీద్ లబ్బి, లబ్బాయి, లబ్బన్, లబ్బ పకీరియా, బోరెవాలె, దేరా ఫకీర్లు, బొంతే వాలే, ఖురేషి,ఖసబ్, మరాఠి ఖసబ్, ముస్లిం కటిక. షైక్, షేక్. సిద్ధి, యాబ, హబ్షి, జసి తురక కాశ, జింకసాయిబులు, చక్కిటకానెవాలె (రోళ్లకు కక్కు కొట్టేవారు), పట్టర్ పోదులు,బిసి గ్రూప్ లో ఉన్న కులాలు దాదాపు 52 సంచార జాతి కులాలు ఉన్నాయి, అలాగే బీసీ ఈ గ్రూప్ లో 14 సంచార ముస్లిం కులాలు ఉన్నాయి. ఇవి డైరక్ట్ గా ఈ సర్వే ద్వారా ప్రభుత్వానికి సర్వే పారంలోని కాలం నెంబర్ 45 ద్వారా తెలుస్తుంది. కానీ ఇప్పుడు ఆ కాలం సర్వే పారం నుండి తొలిగించి సంచార జాతి కులాల ఉనికిని కనుమరుగు చేస్తున్నారు. ఈ విషయం ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు గమనించగలరని సంచార జాతి కులాల నాయకులు, ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# యాచారం మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణ అవకాశం

ప్రముఖ ఎలక్ట్రానిక్ మ్యాను ఫ్యాక్చరింగ్ కంపెనీ జాబ్ మేళా
మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
మన సాక్షి గొంతుక: యాచారం



ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ మంగళవారం రోజున నందివనపర్తి గ్రామంలోని జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ ఆవరణలో ప్రముఖ ఎలక్ట్రానిక్ మాను ఫాక్షరింగ్ కంపెనీ మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ జాబ్ మేళాకు 18 నుండి 28 సంవత్సరాల లోపు వారు తమ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.మెగా జాబ్ మేళా ఇంటర్వ్యూ స్థలం,జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ నంది వనపర్తి, యాచారం మండలం. ఇంటర్వ్యూ డ్రైవ్ తేదీ,మంగళవారం 12-11-2024 సమయం,ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు హెూదా: టెక్నికల్ అసోసియేట్ వయస్సు 18 నుండి 28 వరకుపని ప్రదేశం,తుక్కుగూడ కొంగర కలాన్ అర్హత,10వ %ఽ% ఇంటర్, ఐటీఐ %ఽ% గ్రాడ్యుయేషన్‌జీతం: 15,000/- ఉచిత పికప్ %ఽ% డ్రాప్ %ఽ% 2 సార్లు ఉచిత ఆహారం ఆసక్తి గల అభ్యర్థులు ఈ నంబర్‌లకు కాల్ చేయండి ౦919506650666,౦91 90329 98806ఆసక్తి గల అభ్యర్థులు మంగళవారం సమయానికి ఇంటర్వ్యూకు రావాలి.అవసరమైన పత్రాలు: ఆధార్, పాన్, బ్యాంక్ వివరాలు, 10వ మెమో, 3 పాస్‌ఫోటోలు, రెజ్యూమ్ జిరాక్స్ పత్రాలు తీసుకురావాలి.

# ఆటో ప్రమాదంలో గాయపడ్డ గుణమోని అండాలు కుటుంబ సభ్యులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం



మాజీ సర్పంచ్ రాజునాయక్ మన సాక్షి గొంతుక : యాచారం

యాచారం మండల కేంద్రంలో జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడి, నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నందివనపర్తి గ్రామానికి చెందిన గుణమోని అండాలు కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజునాయక్ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అండాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రకాంత్, గుణమోని గణేష్, బి ఆర్ ఎస్ వి నాయకులు వర్త్యావత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.